నేర్చుకోవడంలో వేగం.. లక్ష్యం ఫలవంతం

తల్లి గర్భం నుంచి మొదలుకొని.. భూ గర్భంలో చేరేవరకు నేర్చుకోవడం అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఇది వేగంగా జరిగినప్పుడు విలువైన కాలాన్ని ఆదా చేయగలుగుతాం. పైగా మన కున్న జ్ఞానంతో ప్రత్యేకతను నిలుపుకోగలుగుతాం. వేగంగా నేర్చుకునేందుకు కొన్ని శాస్త్రీయ మార్గాలను అనుసరించాలి. అవేంటో తెలుసుకుందాం.

స్పీడ్ లెర్నింగ్ టెక్నిక్స్

1) **ఒకే సమాచారాన్ని వివిధ రకాలుగా నేర్చుకోవాలి**
- వివిధ మాధ్యమాలు మెదడులోని వివిధ భాగాలను ఉద్దీపనం చెందిస్తాయి. మెదడు ఎక్కువ ప్రాంతాలు క్రియాశీలం అవుతాయి. తద్వారా సమాచారాన్ని సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. అందువల్ల ఒక నిర్దిష్ట టాపిక్ నేర్చుకోవడం కోసం, కింది మాధ్యమాలను అనుసరించాలి.
- ఆ టాపిక్‌కు సంబంధించిన క్లాస్‌రూమ్ నోట్స్‌ను చదవాలి.
- ఆ టాపిక్‌కు సంబంధించిన ప్రామాణిక పాఠ్యపుస్తకం చదవాలి.
- ఆ టాపిక్‌కు సంబంధించిన వీడియోలను యూట్యూబ్ లో చూడాలి.
- ఆ టాపిక్‌కు సంబంధించిన ఇతర ఆన్‌లైన్ వనరులను (వివిధ బ్లాగ్స్, వెబ్‌సైట్‌లు) చూడండి.
- ఆ టాపిక్‌కు సంబంధించిన మైండ్ మ్యాప్‌ను సృష్టించాలి.
- ఆ టాపిక్‌కు సంబంధించి సొంతంగా నోట్స్‌ను తయారు చేసుకోవాలి.
- ఇక్కడ ఒకే విషయాన్ని నేర్చుకోవడానికి, అన్ని రకాల మాధ్యమాలను ఒకేసారి ఉపయోగించలేరు. అవకాశాన్నిబట్టి వినియోగించాలి. ఈ పద్ధతిలోని ఆంతర్యం ఏమిటంటే.. నేర్చుకోవడానికి చూడటం, వినడం, బోధించడం, రాయడం ఇలా పలు రకాల పద్ధతుల వల్ల వివిధ జ్ఞానేంద్రియాల ద్వారా మెదడు ఉద్దీపనతో క్రియాశీలం అవుతుంది. దాంతో ఆ టాపిక్‌పై పట్టు సంపాదించగలుగుతారు.

2) అన్ని సబ్జెక్టులపై దృష్టిని కేంద్రీకరించడి. అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలి
- ఉదాహరణకు సోమవారం కేవలం గణితం, మంగళవారం చరిత్ర, బుధవారం భౌతిక శాస్త్రం, గురువారం రసాయన శాస్త్రం ఇలా ఒక్కో సబ్జెక్ట్‌కు ఒక్కో రోజు చొప్పున వారంలో ఒక ప్రత్యేక సమయం కేటాయించుకోవాలి. ఒక వేళ రోజూ సాయంత్రం, ఆ రోజు క్లాస్‌లో జరిగిన అన్ని పాఠాలను ఒకసారి రివిజన్ చేసుకుంటే.. రోజూ ఉదయం ఒక్కో రోజు ఒక్కో సబ్జెక్ట్ చొప్పున చదవాలి. అధ్యయన సమయాన్ని విస్తరించడం వల్ల ఆ విషయం వేగంగా నేర్చుకోగలుగుతారు, మెదడులో స్థిరీకరించడం సులభమవుతుంది.

3) **సమయానుసారంగా రివిజన్ చేయాలి**
- కేవలం పరీక్షల ముందు మాత్రమే చదవకుండా, సమయానుసారంగా రివిజన్ చేయాలి. అప్పుడు సమాచార స్థిరత్వం జరిగి, ఎక్కువ కాలం గుర్తుంటుంది.

4) **తరగతి గదిలో సాధ్యమైనంతగా ముందు వరుసల్లోనే కూర్చోవాలి**
- ముందు వరుసల్లో కూర్చుంచే బోర్డును స్పష్టంగా చూడగలుగుతాం, పాఠం మరింత స్పష్టంగా వినగలుగుతాం, ఏకాగ్రతకు భంగం కలగదు. అందువల్ల నేర్చుకునే వేగం పెరుగుతుంది.

5) **మల్టీటాస్కింగ్ చేయవద్దు**
- మల్టీటాస్కింగ్ వల్ల దృష్టి మళ్లి ఏకాగ్రత లోపించి నేర్చుకునే వేగం మందగిస్తుంది. ఏకాగ్రతను మెరుగుపరచడానికి కొన్ని సూచనలు.
- ఫోన్ నోటిఫికేషన్లను ఆఫ్ చేయండి లేదా ఏరోప్లేన్ మోడ్‌లో ఉంచాలి.
- ఫోన్‌కు ఇంటర్నెట్ కనెక్షన్ ఆఫ్ చేయాలి.
- సోషల్ మీడియా వినియోగం చాలావరకు తగ్గించాలి.
- నేర్చుకునే ప్రదేశాన్ని శుభ్రంగా, అందంగా ఉంచాలి.
- ఇలా చేయడం వల్ల ఏకాగ్రత పెరిగి వేగంగా, మెరుగ్గా నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

6) **సమాచారాన్ని సరళీకరించాలి (Simplify), సంక్షిప్తీకరించాలి (summarize), కుదించాలి (compress)**
- సమాచారాన్ని సంక్షిప్త నామం (acronym), కంపారిజన్ టేబుల్, డయాగ్రమ్ లేదా మైండ్ మ్యాప్‌ల ద్వారా చేయవచ్చు. ఈ విధంగా చేయడం వల్ల అభ్యాసన సామర్థ్యం మెరుగుపడి, వేగంగా నేర్చుకోగలుగుతాం.

7) **ఆడియో, వీడియో పరికరాలకు బదులుగా చేతితో నోట్స్ రాసుకోవాలి**
- ఆడియో, వీడియో పరికరాలు ఉపయోగించేటప్పుడు, దృష్టి మళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చేతితో నోట్స్ రాసుకుంటున్నప్పుడు జాగ్రత్తగా వినడం మాత్రమే కాకుండా విషయాన్ని అవగాహన చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. దాంతో వేగంగా నేర్చుకోగలుగుతాం.

8) **మిమ్మల్ని మీరు తరచుగా పరీక్షించుకోవాలి**
- చిన్న చిన్న క్విజ్‌లు, ప్రాక్టీస్ టెస్ట్‌లు, సెమినార్లు, ఆడియో, వీడియో రికార్డుల ద్వారా విషయ అవగాహనను తరచుగా పరీక్షించుకోవాలి. వీటివల్ల విషయ స్పష్టత ఏర్పడి వేగంగా నేర్చుకుంటాం.

9) **నేర్చుకుంటున్న దాన్ని, ఇప్పటికే తెలిసిన దానితో అనుసంధానం చేయాలి**
- ఈ అనుసంధాన ప్రక్రియలో భాగంగా విషయాలను లోతుగా అధ్యయనం చేయడం వల్ల క్రమక్రమంగా వేగంగా నేర్చుకునే సామర్థ్యం మెరుగవుతుంది.

రివిజన్ షెడ్యూల్

1వ రివిజన్: నూతన విషయం నేర్చుకున్న ఒక రోజు తర్వాత
2వ రివిజన్: 1వ రివిజన్ తర్వాత 3 రోజులకు
3వ రివిజన్: 2వ రివిజన్ తర్వాత 7 రోజులకు
4వ రివిజన్: 3వ రివిజన్ తర్వాత 21 రోజులకు
5వ రివిజన్: 4వ రివిజన్ తర్వాత 30 రోజులకు
- ఈ విధంగా రివిజన్ చేయడం వల్ల విషయం షార్ట్ టర్మ్ మెమరీ నుంచి లాంగ్ టర్మ్ మెమరీగా మారుతుంది. దీంతో వివిధ విషయాలపై అవగాహన పెరిగి నేర్చుకునే వేగం మరింతగా పెరుగుతుంది.



కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్
హైదరాబాద్

డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. సెమీకండక్టర్ల రంగానికి సంబంధించి కింది అంశాల్లో సరైనవి ఏవి?
ఎ. గుజరాత్‌లో రెండు, అసోంలో సెమికండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు
బి. రెండు ప్లాంట్లను టాటా ఎలక్ట్రానిక్స్, ఒక ప్లాంట్‌ను సీజీ పవర్ ఏర్పాటు చేస్తుంది
సి. 2029 నాటికి ప్రపంచంలోని చిప్ వ్యవస్థల్లో భారత్ ఐదోస్థానంలో ఉంటుందని అంచనా
డి. ఈ ప్లాంట్లకు 2024 మార్చి 13న ప్రధాని వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు
1) ఎ, బి, సి, 2) బి, సి,
3) సి, డి 4) పైవన్నీ
జవాబు: 4

2. ఎలక్ట్రికల్ మొబిలిటీ ప్రమోషన్ స్కీం (ఈఎంపీఎస్)- 2024కు సంబంధించి సరైనవి ఏవి?
ఎ. ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి
బి. ఈ స్కీం కోసం 500 కోట్లు నిధులను ఏర్పాటు



సి. ద్వి, త్రిచక్ర వాహనాల కోసం మాత్రమే
డి. ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినది
ఈ. రాయితీలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తాయి
1) ఎ, బి 2) ఎ,బి,సి
3) ఎ,డి, ఈ 4) పైవన్నీ
జవాబు: 2

3. జమిలీ ఎన్నికలపై ఉన్నతస్థాయి కమిటీకి సంబంధించి సరైన అంశాలు ఏవి?
ఎ. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో
బి. మార్చి 14న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నివేదిక సమర్పించారు
సి. జమిలీ ఎన్నికలను నిర్వహించాలంటే రాజ్యాంగంలో ఐదు ఆర్టికల్స్‌ను సవరణ చేయాల్సి ఉంటుంది
డి. దీనిపై లా కమిషన్ కూడా నివేదికను సిద్ధం చేసింది
ఈ. పైవన్నీ
1) ఎ, బి 2) ఎ,బి,సి
3) ఎ,డి,ఈ 4) పైవన్నీ
జవాబు: 4

4. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహణ బాధ్యతలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాటికి సంబంధించి సరైన అంశాలు ఏవి?
ఎ. ప్రభుత్వ పాఠశాల వివిధ నిర్వహణ బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది
బి. ఇవి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరుతో పనిచేస్తాయి
సి. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, తాగునీరు, మర్మమత్తు పనులు, టాయిలెట్ల నిర్మాణం, విద్యుదీకరణ, పాఠశాల ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ తదితరాల కోసం డి. డీఈవో, ఎంఈవో, హెచ్ఎంలు దీనిలో సభ్యులు
1) ఎ, బి, సి, 2) ఎ, డి,
3) ఎ, సి, డి 4) పైవన్నీ
జవాబు: 1

5. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ డెవిన్‌కు సంబంధించి సరైనవి?
ఎ. యూఎస్‌కు చెందిన టెక్ కంపెనీ కాగ్నిషన్ రూపొందించింది
బి. ప్రపంచంలో మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్
సి. దీన్ని రక్షణ రంగంలో ఉపయోగించడం కోసం తయారుచేశారు
డి. ఇది ఒక ప్రాంప్ట్ ఇస్తే కోడింగ్, వెబ్‌సైట్స్ క్రియేటింగ్, సాఫ్ట్‌వేర్‌ను సృష్టిస్తుంది
1) ఎ, బి, సి 2) ఎ, బి
3) ఎ,బి, డి 4) ఎ, బి, డి
జవాబు: 4

6. యూసీసీ బిల్లుకు సంబంధించి సరైన అంశాలు?
ఎ. స్వాతంత్ర్యానంతరం దీన్ని ఆమోదించిన తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్
బి. ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఫిబ్రవరి 7న యూసీసీని అమోదించింది
సి. ఈ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మార్చి 11న ఆమోదం తెలిపింది
డి. ఈ బిల్లును అమలు చేస్తున్న రెండో రాష్ట్రం ఉత్తరాఖండ్
1) ఎ, బి, సి 2) ఎ,సి, డి
3) ఎ, బి,సి,డి 4) ఎ, బి, డి
జవాబు: 1

7. మొబైల్ ఫోన్ల తయారికి సంబంధించి కింది వాటిలో సరైన అంశాలు ఏవి?
ఎ. మొబైల్ ఉత్పత్తిలో భారత్ రెండోస్థానం
బి. 2014- 22 మధ్య మొబైల్ తయారీ ఏటా 23 శాతం పెరిగింది
సి. ప్రపంచంలో మొబైల్ల ఉత్పత్తిలో చైనా మొదటిస్థానంలో, వియత్నాం మూడోస్థానంలో ఉంది
డి. మొబైల్ల ఎగుమతిలో భారత్ మూడోస్థానంలో ఉంది
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) ఎ, బి,సి, డి
జవాబు: 4

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...

నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం

హెచ్‌పీసీఎల్‌లో..

హెచ్‌పీసీఎల్ రాజస్థాన్ రిఫైనరీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 126
- **పోస్టులు:** ఇంజినీరింగ్ ప్రొఫెషనల్స్
- **విభాగాలు:** కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఫైర్ అండ్ సేఫ్టీ
- **అర్హతలు:** బీఈ/బీటెక్, డిప్లొమా, బీఎస్సీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** www.hrrl.in

ఎన్ఐటీలో..

దుర్గాపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 43
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://www.nitdgp.ac.in

ఫ్యాకల్టీలు..

డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఢిల్లీలో కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 67
- **పోస్టులు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఏప్రిల్ 8
- **వెబ్‌సైట్:** https://aud.delhi.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్.. కరెంట్ అఫైర్స్, ఫిజిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

కాంగో హరివాణంలోని వర్షపాతం ఏ రకానికి చెందినది?

1. గ్రానైట్ ఒక .... శిల?
1) పాతాళ 2) ఉప పాతాళ
3) అగ్నిపర్వత
4) రూపాంతర ప్రాప్త

2. కింది వాటిలో ఉద్గమ శిల ఏది?
1) గ్రానైట్ 2) గాబ్రో
3) బసాల్ట్ 4) డోలమైట్

3. కింది వాటిలో శకలమయం కాని అవక్షేప శిల ఏది?
1) ఇసుకరాయి 2) సున్నపురాయి
3) బురదరాయి 4) కంగ్లామరేట్

4. ఫలకరాయి దేని నుంచి రూపాంతర ప్రాప్తం చెందినది?
1) సున్నపురాయి 2) ఇసుకరాయి
3) షేల్ 4) గ్రానైట్

5. భారత ద్వీపకల్పం ప్రధానంగా ఏ శిలలతో ఏర్పడింది?
1) అవక్షేప
2) అవక్షేప, రూపాంతర ప్రాప్త
3) అగ్ని, అవక్షేప
4) అగ్ని, రూపాంతర ప్రాప్త

6. కింది మైదానాల్లో ఏది ఉప ధ్రువ మండలంలో ఉంది?
1) మిసిసిపీ 2) నైలు
3) సైబీరియన్ 4) ముర్రే-డార్లింగ్

7. టిబెట్ పీఠభూమి ఒక?
1) పర్వతాంతర పీఠభూమి
2) ఖండ పర్వత ప్రదేశం
3) అగ్ని పర్వత పీఠభూమి
4) కవచ ప్రదేశం

8. పశ్చిమ కనుమలు?
1) ముడత పర్వతాలు
2) పరిశిష్ట పర్వతాలు
3) అగ్ని పర్వతాలు
4) ఖండ పర్వతాలు

9. నదీ వికోశీకరణం వల్ల ఏర్పడిన ఆఖరి రూపాన్ని ఏమంటారు?
1) వరద మైదానం
2) పీడ్‌మాంట్ మైదానం
3) పెనిప్లేన్ మైదానం
4) పెడిప్లేన్ మైదానం

10. భూకంపం మూల స్థానాన్ని ఏమంటారు?
1) భూకంప నాభి 2) అధికేంద్రం
3) తరంగ బిందువు
4) విరూపాకారక కేంద్రం

11. కింది భూ స్వరూపాల్లో ఏది ఉద్గమ అగ్ని పర్వత కారకరూపం?
1) అగ్నిపర్వత గ్రీవం 2) లాకోలిత్
3) బాతోలిత్
4) అగ్నిపర్వత పీఠభూమి

12. కింది పీఠభూముల్లో ఏది అగ్నిపర్వత చర్య వల్ల ఏర్పడింది?
1) టిబెట్ పీఠభూమి
2) అపలేషియన్ పీఠభూమి
3) కొలరాడో పీఠభూమి
4) దక్కన్ నాపల

13. కింది భూకంప తరంగాల్లో దేనికి పార్శ్వాలను కదిలించగల సామర్థ్యం ఉంది?
1) ప్రాథమిక తరంగాలు
2) ద్వితీయ తరంగాలు
3) దీర్ఘ తరంగాలు
4) తృతీయ తరంగాలు

14. భూపటలం ద్వారా మాత్రమే పయనించే సామర్థ్యం కలిగిన భూకంప తరంగాలు?
1) P- తరంగాలు 2) S- తరంగాలు
3) L- తరంగాలు
4) వక్రీభవన తరంగాలు

15. శిలాజాలు ఉండే శిలలు?
1) పాతాళ శిలలు 2) అగ్ని శిలలు
3) అవక్షేప శిలలు
4) రూపాంతర ప్రాప్త శిలలు

16. 'వెసూవియస్' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
1) ఇండోనేషియా 2) ఇటలీ
3) అమెరికా 4) జపాన్

17. నదీలోయ దిగువకు పోయినప్పుడు సరైన వరుస క్రమంలో వచ్చే భూ స్వరూపాలు ఏవి?
1) భాండరంధ్రం, వరద మైదానం, ఒండలి వీవన
2) భాండరంధ్రం, ఒండలి వీవన, వరద మైదానం
3) ఒండలి వీవన, వరద మైదానం, భాండరంధ్రం
4) వరద మైదానం, ఒండలి వీవన, భాండరంధ్రం

18. హిమగర్తలు వేటితో కలిసి ఉండవు?
1) లోయ హిమానీ నదాలు
2) ఖండాంతర్గత హిమానీ నదాలు
3) ఆల్పైన్ హిమానీ నదాలు
4) గిరిపద హిమానీ నదాలు

19. హిమానీ నద క్రమక్షయ కారకాలైన సరైన జంట పదాలను గుర్తించండి.
1) భక్షణ, ఘర్షణ
2) ఎగురవేత, రాపిడి
3) ఉప ఘర్షణ, ఉత్పతనం
4) జలోత్పీడన చర్య, భక్షణ

20. 'బజాడా' అనేది ఒక?
1) ఒండలి మైదానం 2) ఇసుక దిబ్బ
3) డైక్ 4) శిలా పీఠభూమి

21. ఎడారిలో గల సువిశాల సమతల శిలాతలాన్ని ఏమంటారు?
1) హమాడా 2) బజాడా
3) ఎర్గ్ 4) యార్‌డంగ్

22. భూమి లోపలి గుహల కప్పు నుంచి కిందికి వేలాడే సున్నపురాతి స్తంభాలను ఏమంటారు?
1) ఊడ శిల 2) పుట్ట శిల
3) సున్నపు రాతి స్తంభాలు
4) హమ్స్

23. కార్స్ట్ ప్రాంతంలో విశాలంగా, లోతుగా గరాటు రూపంలోని గుంటలను ఏమని పిలుస్తారు?
1) ఉపలాస్ 2) కందరాలు
3) సింక్‌హోల్స్ 4) డొలైన్స్

24. ఎడారిలో గల పల్లపు ప్రాంత అంతఃస్థలీయ సరస్సులను ఏమంటారు?
1) జూగెన్స్ 2) ప్లయాలు
3) పియెడ్‌మాంట్స్ 4) ఎర్గ్స్

25. అత్యధిక ఓజోన్ సాంద్రీకరణం ఏ ఆవరణంలో ఉంది?
1) ట్రోపో ఆవరణ 2) స్ట్రాటో ఆవరణ
3) అయనో ఆవరణ 4) ఎక్సో ఆవరణ

26. నైరుతి దిశ వైపు వీచే వ్యాపార పవనాలను ఏమంటారు?
1) నైరుతి పవనాలు
2) ఈశాన్య పవనాలు
3) దక్షిణ పవనాలు
4) పశ్చిమ పవనాలు

27. భూమికి ప్రసరితమైన సౌరశక్తిని ఏమని పిలుస్తారు?
1) ఇన్సులేషన్ 2) సౌరపుటం
3) వికిరణ శక్తి 4) సౌర పవనం



28. సాధారణ క్షీణతా క్రమంలోగల ఉష్ణోగ్రత విభిన్నతి విలువ?
1) ప్రతి 165 అడుగుల ఎత్తుకు 1^0F తరుగుదల
2) ప్రతి 165 అడుగుల ఎత్తుకు 1^0F పెరుగుదల
3) ప్రతి 165 మీటర్ల ఎత్తుకు 1^0C తరుగుదల
4) ప్రతి 165 మీటర్ల ఎత్తుకు 1^0C పెరుగుదల

29. కింది వాటిలో ఉష్ణోగ్రత విలోమానికి ఏవి అనుకూల పరిస్థితులు?
1) శీతాకాలపు అతి చల్లటి రాత్రులు, నిర్మలాకాశం, పొడిగాలి, పవనాలు లేకుండటం
2) శీతాకాలపు అతి చల్లటి రాత్రులు, మేఘావృత ఆకాశం, పవనంతో కూడిన తేమ గాలి
3) చల్లటి వేసవి రాత్రులు, నిర్మలాకాశం, పవనంతో కూడిన తేమ గాలి
4) పవనంతో కూడిన చల్లని వేసవి రాత్రులు, మేఘావృత ఆకాశం, తేమ గాలి

30. కాంగో హరివాణంలోని వర్షపాతం ఏ రకానికి చెందినది?
1) పర్వతీయ 2) చక్రవాత
3) రుతుపవన 4) సంవహన

31. దక్షిణార్ధ గోళంలో కింది ఏ ప్రాంతం రుతు పవన వర్షపాతం పొందుతుంది?
1) ఆస్ట్రేలియా ఉత్తర భాగం
2) న్యూజిలాండ్ ఉత్తర ద్వీపం
3) న్యూజిలాండ్ దక్షిణ ద్వీపం
4) టాస్మేనియా ఉత్తర ప్రాంతం

32. 60^0-65^0 అక్షాంశాల మధ్య వాతావరణ పీడనం?
1) అల్ప పీడనం 2) అధిక పీడనం
3) సాధారణ పీడనం
4) అత్యధిక పీడనం

33. కింది వాటిలో ఉష్ణమండల ఎడారి కానిది ఏది?
1) సహారా 2) అటకామా
3) కలహారి 4) గోబి

34. డోల్‌డ్రమ్ ఒక..?
1) తీవ్రతర పవనాలు గల ప్రాంతం
2) అధిక పీడనం గల ప్రాంతం
3) కిందికి దిగే గాలి గల ప్రాంతం
4) పైకి పోయే గాలి గల ప్రాంతం

35. మధ్యధరా శీతోష్ణస్థితి గల ప్రాంతాల్లో.... ప్రసిద్ధి?
1) అడవుల పెంపకం
2) ద్రాక్ష తోటల పెంపకం
3) తేనెటీగల పెంపకం
4) పట్టుపురుగుల పెంపకం

36. కింది ప్రాంతాల్లో మధ్యధరా శీతోష్ణస్థితి ప్రభావితం కానిది ఏది?
1) దక్షిణ ఫ్రాన్స్
2) మధ్య కాలిఫోర్నియా
3) దక్షిణ చిలీ
4) నైరుతి ఆస్ట్రేలియా

37. మధ్యధరా ప్రాంతాలు శీతాకాలంలో వర్షపాతం పొందటానికి గల కారణం?
1) పశ్చిమ పవనాలు ధ్రువాల వైపు జరుగుట
2) పశ్చిమ పవనాలు భూమధ్య రేఖ వైపు జరుగుట
3) వ్యాపార పవనాలు ధ్రువాల వైపు జరుగుట
4) వ్యాపార పవనాలు భూమధ్య రేఖ వైపు జరుగుట

38. పెరూ ప్రవాహం శీతల ప్రవాహం, ఎందుకంటే?
1) అది దక్షిణ ధ్రువాన పుడుతుంది
2) అది ఉన్నత అక్షాంశాల నుంచి కింది అక్షాంశాల వైపు ప్రవహిస్తుంది
3) అది మార్గమధ్యన ఉష్ణాన్ని కోల్పోతుంది
4) అది శీతాకాలమందు మాత్రమే ప్రవహిస్తుంది

39. ఘనీభవించిన వర్షబిందువులతో కూడిన అవపాతాన్ని ఏమంటారు?
1) హిమం 2) వడగళ్లు
3) హిమ శిఖరం 4) గ్లేజ్

40. 30^0-40^0 అక్షాంశాల మధ్య తూర్పు ప్రాంతాల్లో వర్షపాతం ఏ కాలంలో సంభవిస్తుంది?
1) శీతా కాలంలో
2) వేసవి కాలంలో
3) వర్షా కాలంలో
4) సంవత్సరం పొడవునా

సమాధానాలు

1. 3	2. 4	3. 3	4. 3
5. 3	6. 3	7. 1	8. 4
9. 3	10. 1	11. 4	12. 4
13. 3	14. 3	15. 3	16. 2
17. 2	18. 4	19. 3	20. 1
21. 1	22. 1	23. 4	24. 2
25. 2	26. 2	27. 2	28. 3
29. 1	30. 1	31. 1	32. 1
33. 4	34. 4	35. 2	36. 3
37. 2	38. 2	39. 2	40. 2

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

నవోదయలో 1377 నాన్ టీచింగ్ స్టాఫ్

దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌వీఎస్ కార్యాలయాలు, ఎన్ఎల్ఐలు, విద్యాలయాల్లో కింది నాన్ టీచింగ్ స్టాఫ్ భర్తీకి నవోదయ విద్యాలయ సమితి ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1377
పోస్టులు: ఫిమేల్ స్టాఫ్ నర్స్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఆడిట్ అసిస్టెంట్, జూనియర్ ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్, లీగల్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, కంప్యూటర్ ఆపరేటర్, క్యాటరింగ్ సూపర్‌వైజర్, మెస్ హెల్పర్, ఎంటీఎస్ తదితరాలు
అర్హతలు: 10, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ. వేర్వేరు పోస్టులకు వేర్వేరుగా ఉన్నాయి. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
ఎంపిక: రాతపరీక్ష, ట్రేడ్/స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, వైద్యపరీక్షల ద్వారా
రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం
వయస్సు: స్టాఫ్‌నర్స్‌కు 35 ఏండ్లు, ఏఎస్‌వోకు 33 ఏండ్లు, ఆడిట్ అసిస్టెంట్- 30, ట్రాన్స్‌లేషన్ ఆఫీసర్-32, లీగల్ అసిస్టెంట్- 35, స్టెనోగ్రాఫర్- 27 ఏండ్లు, కంప్యూటర్ ఆపరేటర్- 30, క్యాటరింగ్ సూపర్‌వైజర్- 35 ఏండ్లు, ఎలక్ట్రిషియన్ కమ్ ప్లంబర్- 40 ఏండ్లు, ల్యాబ్ అటెండెంట్, మెస్ హెల్పర్, ఎంటీఎస్- 30, మిగిలిన పోస్టులకు 27 ఏండ్లు మించరాదు
నోట్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా రిజర్వ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: తర్వాత ప్రకటిస్తారు
వెబ్‌సైట్: https://navodaya.gov.in